# 100 Days Action Plan

**Class : 10** **Subject : SOCIAL STUDIES (TM)**

## DAY - 1

**FOR C, D GRADES** **2 x 2 = 4 M**

**1. క్రింది పటమును పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానము వ్రాయుము.**

జ.




1. భారతదేశ ప్రామాణిక రేఖాంశముగా పిలువబడు రేఖాంశం ఏది ?
2. భారతదేశమును రెండుగా విభజించు అక్షాంశము ఏది ?

**2. గంగా సింధు మైదానములో అత్యధిక జన సాంద్రతకు కారణములు ఏవి ?**

జ. 1. హిమాలయ నదులచే తీసుకురాబడిన ఒండ్రు మట్టి నిక్షేపములతో గంగా సింధుమైదానములు ఏర్పడినవి.

2. ఇవి అత్యంత సారవంతమైనవి. వ్యవసాయానికి అత్యంత అనుకూలమైనవి.

3. వ్యవసాయం ప్రధాన వృత్తి కనుక ప్రజలు ఈ ప్రాంతంలో స్థిరపడ్డారు.

4. ఈ ప్రాంతంలో భూగర్భజలవనరులు పుష్కలంగా ఉన్నాయి. రవాణా సౌకర్యాలు అభివృద్ధి చెందుట వలన పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా ఈ ప్రాంతం ఉంది.

5. సాగునీరు, త్రాగునీరు, వర్తక వ్యాపారాలకు ఈ మైదానాలలో ఉన్న నదులు ఉపయోగపడుతున్నాయి. కనుక గంగా సింధు మైదానములో అత్యధిక జనసాంద్రత కలదు.

**4 × ½ = 2**

**3. తూర్పు కనుమలలో ఎత్తైన శిఖరం** ( )

A. అనైముడి B. దొడబెట్ట C. గురుశిఖార్ D. అరోయకొండ

**4. క్రింది వానిలో భారతదేశం గుండా పోని అక్షాంశము** ( )

A. $8^0$ ఉత్తర అక్షాంశము B. $48^0$ ఉత్తర అక్షాంశము

C. $12^0$ ఉత్తర అక్షాంశము D. $36^0$ ఉత్తర అక్షాంశము

**5. పిర్ పంజాల్ శ్రేణి ఈ ప్రాంతంలో కలదు.** ( )

A. ఉన్నత హిమాలయాలు B. నిమ్న హిమాలయాలు C. శివాలిక్ శ్రేణి D. పూర్వాంచల్

**6. ఘగ్గర్ నుండి తీస్తా నది వరకూ విస్తరించి ఉన్న ప్రాంతం** ( )

A. సింధు మైదానం B. గంగా మైదానము C. ఉత్తర మైదానము D. దక్షిణ మైదానము

**7. భారత కాలమానానికి గ్రీనిచ్ కాలమానానికి వ్యత్యాసమెంత ?** **4×1=4**

జ. భారత కాలమానము గ్రీనిచ్ కాలమానానికి 5½ గంటల ముందు.

**8. టెరాయి అనగానేమి?**

జ. భాబర్ మండలానికి క్రిందుగా చిన్న నదులు, వాగులుగా ప్రవహిస్తూ అవి తిరిగి భాబర్ నుండి ఉపరితలానికి వెల్లువై ప్రవహించడం వల్ల చిత్తడి నేలలు ఏర్పడతాయి. ఈ ప్రాంతాన్ని టెరాయి అని పిలుస్తారు.

**9. ఇందిరా పాయింట్ అనగా నేమి ?**

జ. భారతదేశపు దక్షిణపు కొన నికోబార్ దీవులలో ఉంది. దీనిని ఇందిరా పాయింట్‌గా పిలుస్తారు.

**10. భారతదేశపు ఉనికిని తెల్పండి ?**

జ. భారతదేశము $8^0 4'$ మరియు $37^0$ $6'$ ఉత్తర అక్షాంశాల మధ్య, $68^0 7'$ మరియు $97^0 25'$ తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించి ఉంది.

**FOR A,B GRADES**

**11. ఏవేనీ నాలుగు భారతదేశ ప్రధాన భూస్వరూపాలను గూర్చి వివరించండి.** **1×4=4**

## DAY - 2

**FOR C, D GRADES** **2 x 2 = 4 M**

**1. క్రింది ప్రాంతాలను భారతదేశ అవుట్‌లైన్ పటములో గుర్తించండి.**

జ.




A. సర్కారు తీరం B. కె 2

C. జైపూర్ D. గుజరాత్

**2. తూర్పు తీర మైదానానికి పశ్చిమ తీర మైదానానికి గల వ్యత్యాసాలేవి ?**

జ.

| తూర్పు తీర మైదానము | పశ్చిమ తీర మైదానము |
|---|---|
| 1. ఇవి బంగాళాఖాతానికి తూర్పు కనుమలకు మధ్య విస్తరించి ఉన్నాయి | 1. ఇవి అరేబియా సముద్రానికి పశ్చిమ కనుమలకు మధ్య విస్తరించి ఉన్నాయి. |
| 2. ఇవి విశాలమైనవి. | 2. ఇవి ఇరుకైనవి. |
| 3. ఇవి సారవంతమైనవి. | 3. ఇవి తక్కువ సారవంతమైనవి. |
| 4. ఇవి వ్యవసాయ పరంగా అభివృద్ధి చెందినవి. | 4. ఇవి వ్యవసాయపరంగా అభివృద్ధి చెందినవికాదు. |
| 5. ఇక్కడ చిల్కా, కొల్లేరు, పులికాట్ వంటి సరస్సులున్నాయి. | 5. ఇక్కడ సరస్సులేమీ లేవు. |

**4 × ½ = 2**

**3. భారతద్వీపకల్పం ఇందులో భాగము** ( )

A. అంగారా భూమి B. దక్కన్ పీఠభూమి C. థార్ ఎడారి D. గోండ్వానా భూమి

**4. క్రింది వానిలో అంతస్థలీయ నది** ( )

A. లూనీ B. నర్మదా C. తపతీ D. గంగా

**5. మహా భారత్ శ్రేణి ఇక్కడ కలదు** ( )

A. ఉన్నత హిమాలయాలు B. నిమ్న హిమాలయాలు C. బాహ్య హిమాలయాలు D. ఆరావళి పర్వతాలు

6. అన్నామలై కొండలలో ఎత్తైన శిఖరం ( )

A. అనైముడి B. దొడబెట్ట C. గురుశిఖార్ D. అరోయకొండ

7. హిమాలయాలలో వేసవి విడుదులేవి ? 4×1=4

జ. సిమ్లా, ముస్సోరీ, రాణీఖేత్, నైనిటాల్.

8. అగ్ని పర్వతాలతో ఏర్పడిన భారతదేశ దీవులేవి ?

జ. అండమాన్ నికోబార్ దీవులు

9. ద్వీపకల్ప పీఠభూమిలో రెండు భాగాలేవి ?

జ. ద్వీపకల్ప పీఠభూమిని రెండు ప్రధాన భాగాలుగా విభజించవచ్చు. అవి మధ్య ఉన్నత భూములు (మాళ్వా పీఠభూమి) మరియు దక్కన్ పీఠభూమి.

10. శివాలిక్ శ్రేణులకు గల ప్రాంతీయ పేర్లు ఏవి ?

జ. శివాలిక్ శ్రేణులను ప్రాంతీయంగా వివిధ పేర్లతో పిలుస్తారు. అవి జమ్మూలో జమ్ము కొండలు, అరుణాచల్ ప్రదేశ్‌లో మిష్మి కొండలు, అసోంలో చచార్‌కొండలు.

**FOR A,B GRADES**

11. గంగా సింధు మైదానం ద్వీపకల్ప పీఠభూమికి భిన్నమైనది. ఎందువలన ? 1×4=4

## DAY - 3

**FOR C, D GRADES** 2 x 2 = 4 M

1. భారతదేశ ద్వీప సముదాయాల గురించి వ్రాయండి

జ. 1. భారత ద్వీపకల్పానికి ఇరువైపులా రెండు ద్వీప సముదాయాలు ఉన్నవి. అవి అండమాన్ నికోబార్ దీవులు మరియు లక్షదీవులు.

2. అండమాన్ నికోబార్ దీవులు బంగాళా ఖాతము లోనూ, లక్షదీవులు అరేబియా సముద్రంలోనూ ఉన్నాయి.

3. అండమాన్ నికోబార్ దీవులు సతత హరిత అరణ్యాలతో మంచి అటవీ సంపదను కలిగి ఉన్నాయి. ఇవి ఆధునికత సోకని పురాతన ప్రజల నివాసాలకు ఆలవాలము. ఇవి అగ్ని పర్వతాల నుండి ఏర్పడినవి.

4. లక్షదీవులు ప్రవాళ భిత్తికల నుండి ఏర్పడినవి. ఇవి రకరకాల వృక్ష, జీవ జాతులకు ప్రఖ్యాతి గాంచినవి.

2. "భారత ద్వీపకల్పం" అన్న పదాన్ని తరచుగా ఎందుకు ఉపయోగిస్తాము ?

జ. 1. ద్వీపకల్పమనగా మూడు వైపులా నీరుచే, ఒకవైపు భూభాగముచే ఆవరింపబడి ఉన్న ప్రదేశము.

2. భారతదేశానికి తూర్పున బంగాళాఖాతం, పడమరన అరేబియా సముద్రం మరియు దక్షిణాన హిందూ మహా సముద్రం ఉన్నాయి. అందువల్ల భారతదేశాన్ని ద్వీపకల్పం అని పిలుస్తారు.

4 × ½ = 2

3. లక్షదీవులు ఇక్కడ కలవు ( )

A. బంగాళా ఖాతం B. అరేబియా సముద్రం

C. పసిఫిక్ మహా సముద్రం D. హిందూ మహా సముద్రం

4. రాజస్థాన్‌లో థార్ ఎడారికి నీటి వసతి అందించే భారతదేశంలోనే పొడవైన కాలువ ( )

A. బకింగ్ హామ్ కాలువ B. కె.సి. కాలువ C. కెన్ కాలువ D.ఇందిరాగాంధీ కాలువ